(క్రిందటి సంచిక తరువాయి)

5 హేమంతం గడిచి శిశిరం ప్రవేశించింది. వుంచు మరింత ఘనీభవించి ప్రకృతి జడమైనట్టు గోచరిస్తున్నది. ప్రణయ కేళీ కలాప పారవశ్యంలో ఋతు చక్ర భ్రమణాన్ని మరిచిన కుబేరనాగను ఋతుక్రమమూ మరిచింది. —

కుబేరనాగ గృహిణి దౌహృదలక్షణాలు గుర్తించిన కాశ్మీర రాజ్ఞి సునందాదేవి ఎంతో ఆనంద పరవశ అయింది. కుబేరనాగలో ఉత్పన్నమయ్యే వాంఛను కనిపెడుతూ, వాటిని తీర్చడానికి స్వయంగా తగిన ఏర్పాట్లు చేసేది సునందాదేవి.

ప్రణయ కేళిలో ఇంతకాలమూ కుబేరనాగలో గోచరించే లాంఛన్యం క్రమంగా అంతర్యంగా మారుతూ ఉంటే చంద్రగుప్తునికి అర్థం కాలేదు. కుబేరనాగ చెప్పడానికి సిగ్గుపడింది కాని, ఈ విషయం దాచిపెట్టగలిగేది కాదుకదా? తాను తండ్రి కాబోతున్నానని తెలుసుకున్న చంద్రగుప్తుని ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

"నాగా!" —

"స్వామీ!"

"బహుమతి ఏం కావాలి?"

"మీ మతి నా మీదనే సదా ఉండేట్టు అనుగ్రహించండి."

"ప్రణయ పారవశ్యంలో మనం కాల గతినే మరిచిపోయాం."

"అవును, స్వామీ. ఈ శుభ వర్తమానం మా అమ్మా నాన్నలకూ, మామగారికీ తెలియపరచాలి."

"ఆలాగే."

"స్వామీ, మనం మధురకు వెళ్ళిపోదాం."

"ఎందుకూ? కాశ్మీరదేశం వెగటు పుట్టిందా? భూపాలవర్మా, మనందాదేవీ నిన్ను తలిదండ్రులకన్నా మిన్నగా చూచుకుంటున్నారు గదా?"

నిజానికి చంద్రగుప్తునికి తన జీవితమంతా ఇక్కడే గడిపివేయాలని ఉన్నది.

"అవును. కాని, మనం వారి అతిథులం. మనం ఇక్కడికి వచ్చి కొన్ని మాసాలు గడిచిపోయినవి. అతిథులు నిర్వాదగా వెళ్ళిపోవడమే మర్యాద. నాకూ మా అమ్మ చేత గోరుముద్దలు తినాలి ..." అంటూ కుబేరనాగ సిగ్గుపడింది.

"అదా ముఖ్యమైన సంగతి. ఆలాగే. భూపాలవర్మ అనుమతి తీసుకొని వెంటనే బయలుదేరదాం."

భూపాలవర్మా, మనందాదేవీ వీరి ప్రయాణ నిర్ణయం వార్త ఆలకించి కొంత బాధపడ్డారు. అన్ని మాసాలు తమతో ఇంత సన్నిహితంగా ఉండి, తమ బిడ్డల కన్నా మిన్నగా తమతో కలిసిపోయి మెలగుతున్నవారు హఠాత్తుగా ప్రయాణ సన్నాహాలు చేసుకుంటూ ఉంటే, ఏదో అవ్యక్తమైన విచారం కలిగింది ఆ రాజదంపతుల మనస్సుల్లో. అయినా, కుబేరనాగ పరిస్థితిలో వారిని వారించడం సమంజసమూ కాదు.

కాశ్మీరం వదిలి బయలు దేరాడన్న మాటేకాని, చంద్రగుప్తునికి ఇంత త్వరగా మధురకు కానీ, పాటలీపుత్రానికి కానీ వెళ్ళడం మతరాయా ఇష్టంలేదు. భవిష్యత్తును గురించిన ఏదో ఆందోళన అతని మనస్సును ఆవరించి ఉన్నది. కుబేర నాగతో ఎంత సంభోగ సుఖం అనుభవిస్తూ ఉన్నా, అతని మనస్సు మీద ప్రగాఢంగా పడి ఉన్న ధ్రువదేవి ముద్ర ఇంకా చెరిగిపోలేదు. తన నవోగత వాంఛ లజ్జాకర పరిస్థితిలో కుబేరనాగ ఎదుట ప్రదర్శితమైనా, ఆ వాంఛ తన మనస్సును విడిచి తొలగిపోలేదు, ఏదో కుబేరనాగ ఎదుట మరోకసారి బయటపడకుండా జాగ్రత్త పడుతున్నాడు కాని.

నిజానికి కుబేరనాగతో తన అనుభవం ఆత్మవంచన. ధ్రువదేవిని తన భార్యా పత్నిగా పూజనీస్తానని కుబేర నాగను నమ్మించడం ఆత్మవంచన.

తా నిప్పుడు మధురకు వెళ్ళినా కాశ్మీర రాజ గృహంలో అతిథిగా ఉన్నంత గౌరవగా మామగారి ఇంట్లో ఉండగలడా?

కుబేరనాగ ఎంత విశ్లేష పుత్రిక అయినా, తను జాతిగా తన మర్యాద తాను నిలుపుకోవాలి. అందుకని వీలైనంత త్వరలో తాను పాటలీపుత్రం వెళ్ళక తప్పదు.

పాటలీపుత్రం — ధ్రువదేవి — విగ్రహంలేని తన మనస్సు — అతనిలో ఏదో ఆందోళన.

అందుకే కాశ్మీరం నుండి తిన్నగా మధురకు వెళ్ళక ప్రయాణాన్ని ద్రవిడ ప్రాణాయామం చేశాడు. కుబేర నాగ వారిన్నూ, మళ్ళీ ఇలా స్వేచ్ఛగా తిరగడానికి వీలువదలని గాంధార, మత్స్య, పాంచాల, కురుక్షేత్ర రాజ్యాలు తింకిస్తూ, ఆయా రాజుల ఆతిథ్యం స్వీకరిస్తూ, హస్తినాపురం మీదుగా మధురకు చేరేసరికి నెలకు పైగానే పట్టింది.

గణపతి నాగేంద్రుడూ, దేవనాగ ఖాళికి ఆదర పూర్వకమైన స్వాగతం ఇచ్చారు.

భర్త సాన్నిధ్యంలో ప్రణయ సామ్రాజ్యంలో మనస్తమూ మరిచిపోయిన కుబేరనాగకు తల్లినీ, తండ్రినీ చూడగానే తా లోకానికి వచ్చినట్లు అయింది.

వివాహానికి పూర్వం ఒక్క క్షణం తల్లిని విడిచి ఉండలేని తను ఇంతకాలం ఆమెకు దూరంగా ఎలా ఉండగలిగిందో తలుచుకుంటే నే ఆశ్చర్యంగా ఉందామెకు. ఆమె ఆ మాటే అన్నది చంద్రగుప్తునితో. చంద్రగుప్తుడు నవ్వాడు.

"మీ స్త్రీ జాతి తత్త్వమే అంత. భర్త లభించగానే కన్నతల్లినీ, సంతాన ప్రాప్తి కలగగానే భర్తనీ ఇట్టే మరిచిపోతారు."

కుబేరనాగ చిరుకోపం ప్రదర్శించింది.

"మీ మగవారు మాత్రం ..."

"అబ్బో! అనవా మరి? మమ్మల్ని చూపులతో బంధించినడేసి, పైగా పగలు, సోవీ, ఛుపు డీ జాలి యుద్ధం ఎందుకుగాని — నీ కోరిక తీరింది."

"ఏమి టది?"

"అదే — మీ అమ్మచేత గోరు ముద్దలు ..."

"అదా ... ఓ!"

"మరి నాకూ నీ చేత ..."

"నేనంటే పరే. మీ కేమైంది?" కొంటెగా నవ్వింది.

"నాకా ... ఆకలి ..."

ఇద్దరూ నవ్వుకున్నారు.

రోజులు మళ్ళీ దొర్లిపోతున్నవి. కుమార నాగేంద్రుడు తన బావగారికి మధురానగర విశేషాలన్నీ చూపించి వస్తున్నాడు. కాని, చంద్రగుప్తునికి ఇక్కడ రోజులు వృథాగా గడుపుతున్నట్టుగా ఉన్నది.

ఒక రాత్రి భోజన సమయంలో మామగారి నడిగాడు:

"పాటలీపుత్రం నుండి వార్త ఏదైనా వచ్చిందా—నేను రాజప్రతినిధిగా ఏ నగరంలో ఉండాలన్న విషయమై?"

"ఉజ్జయినీ నగరం నిర్ణయించినట్టు పారం క్రితమే వార్త వచ్చింది. మీరు కాశ్మీరం నుండి తిరిగి రాగానే వర్తమానం పంపిస్తే, శుభముహూర్తం నిర్ణయించి, మిమ్మల్ని ఉజ్జయినిలో రాజప్రతినిధిగా నియుక్తులను చేయడానికి ఏర్పాట్లు చేయగల మన్నారు."

"అయితే, నేను తక్షణం పాటలీపుత్రం వెడతాను."

"అలాగే వెళ్ళవచ్చు. మీరు కాశ్మీరం నుండి తిరిగి వచ్చిన వర్తమానంతోబాటు ఈ సమయంలో కుబేరనాగకు కలగవలసిన శుభ సీమంతోత్సవానికి ముహూర్తం నిశ్చయించి, మీ వారికి ఆహ్వానం పంపి ఉన్నాను. ఈ శుభ కార్యం జరిగి పోనివ్వండి."

"ఎప్పుడు?"

"ఇంకా పది రోజు లున్నవి."

చంద్రగుప్తుడు కాస్సేపు మౌనంగా ఉన్నాడు. కొన్ని క్షణాలు ఆగి, "ఇంతలో నేను ఉజ్జయినీ విశేషాలు చూచుకుని వస్తాను" అన్నాడు.

"రాజప్రతినిధి అంతస్తులో వెళ్ళవలసిన మీరు కేవలం రాజకుమారుడుగా వెళ్ళడంలో మర్యాద ఏముంటుంది?"

"నేను ప్రచ్ఛన్న వేషంలో సామాన్యుడుగా వెళ్ళి చూసి వస్తాను. అక్కడి పుర ప్రజల మనస్తత్త్వాలు ముందుగా తెలుసుకుని ఉండటం మంచిది గదా?. . ."

గణపతి నాగేంద్రుడు తన జాతాతను ఇంక వారించ లేకపోయాడు.

"మీ అభీష్టం. అలాగే కానివ్వండి. కాని, మీరు ఎంతటి అపాయం బారులైనా, ఒక్కరే వెళ్ళడం మంచిది కాదని మా అభిప్రాయం. మీకు తోడుగా మా కుమార నాగేంద్రుని కూడా తీసుకుని వెళ్ళండి."

"అలాగే కానివ్వండి."

ఇంతలో చంద్రగుప్తుడు ఉజ్జయినీకి ప్రయాణం పెట్టుకోవడం కుబేరనాగకు బొత్తిగా ఇష్టం లేదు. అయినా, భర్త ముఖంలో ఆ ఉత్సాహం, కౌతుకం చూచి అతణ్ణి గట్టిగా వారించలేక పోయింది.

"మీరు వెంటనే తిరిగి రావాలి" అన్నది తడి కన్నులతో.

"సీమంతం నాటికి నేను ఇక్కడ ఉండక తప్పదు గదా?" అన్నాడు అనునయంగా ఆమె కంటి తడి వేళ్ళతో తుడుస్తూ.

నిజానికి అతడు ప్రస్తుతం ఉజ్జయినీ వెళ్ళవలసిన అవసరం లేదు. కాని, ఇక్కడ ఉండటం చెరసాలలో బందీగా ఉన్నట్టు ఉన్నది. కాశ్మీరంలో గడిపినట్టు అవాంతరాలూ కుబేరనాగ సాన్నిధ్యంలో ఇక్కడ గడపలేదు గదా? మరి చేసే రాచ కార్యమూ వేరే లేదు. ఇలా వెళ్ళి రావడం కాలక్షేపంగా ఉంటుందని ప్రయాణం పెట్టుకున్నాడు. కుమార నాగేంద్రుని సంబరమూ, సంతోషమూ ఇంతా అంతా కాదు.

మధురానగరం పొలిమేరలు దాటాక సామాన్య పౌరుల వలె వేషాలు మార్చుకున్నారు, బావా మరుదు లిద్దరూ.

అశ్వారూఢులైన వారు ఉజ్జయినీ నగరం చేరేసరికి మూడు రోజులు పట్టింది. వారు లోక ధర్మ పత్రంలో బస చేశారు. అశ్వాలను పత్రం పర్యవేక్షకులకు అప్పగించి పాదచారులై నగర విశేషాలు చూస్తున్నారు.

ఉజ్జయినీ నగరం పాటలీపుత్ర నుంచ వికాలమైనదీ కాకపోయినా, అన్ని విధాల పాటలీపుత్రంతో సరితూగ శక్తి మహా నగరం. ప్రస్తుతం క్షాత్రపుల ఆధీనంలో ఉంటున్నది.

సముద్రగుప్త మహారాజు తన ద్వితీయ పుత్రుడైన చంద్రగుప్తుని రాజప్రతినిధిగా ఇక్కడ నియుక్తుణ్ణి చేయబోతున్నారు అన్న విషయం అందరికీ తెలిసిపోయినట్టు ఉంది. చంద్రగుప్తుని రాక కోసం నిరీక్షిస్తున్న కౌతుకం ద్యోతక మౌతున్నది ప్రజలలో. దానితోబాటు సింహసేనుని పరిపాలనలో కొంత అసంతృప్తీ గోచరిస్తున్నది ప్రజల మాట అనుబట్టి.

సింహసేనుని పేరు వినగానే చంద్రగుప్తుని రక్తం మళ్ళీ కుతకుత లాడటం మొదలు పెట్టింది—అతనిలో ప్రత్యక్షంగా తలపడి, అతని అంతు చూడాలని. కాని, అదను కాదని నిగ్రహించుకున్నాడు.

"ఇక్కడి విశేషాలూ, ప్రజల అభిప్రాయాలూ తెలుసుకోవడం జరిగింది గదా? ఇంక మనం కట్టిన వేషం తీసి వేసి. . ." అని ఏదో అనబోయాడు కుమారనాగేంద్ర.

"హుష్! మనం మళ్ళీ మధుర చేరే వరకూ ప్రచ్ఛన్నంగా ఉండవలసిందే. మన నిజ స్వరూపం బయటపడితే పర్యవసానం మరో విధంగా ఉండి, మహారాజుగారి ఆజ్ఞను పాటించకుండా వచ్చిన వారమౌతాము" అన్నాడు చంద్రగుప్తుడు.

కుమారనాగేంద్రుడు ఇంకేమీ మాట్లాడకుండా మౌనంగా చంద్రగుప్తుని అనుసరిస్తున్నాడు. వారు నడుస్తూ మహాకాళి దేవాలయం చేరారు.

ఆ సమయంలో మహాకాళేశ్వరునికీ, మహాకాళికీ దీపారాధన జరుగుతున్నది. కే గంటలు శ్రావ్యంగా మోగుతున్నవి. ఇద్దరూ భక్తి ప్రపత్తులతో ఆ ఆదిదేవులకు నమస్కరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాకారంలో అత్యద్భుతంగా, నేత్రపర్వంగా ఉన్న శిల్పాలను పరిశీలనగా చూస్తూ, నెమ్మదిగా అలాగే బహిఃప్రాకారంలో ప్రదక్షిణంగా వస్తున్నారు.

ఆలయం వెనక భాగంలో పెద్ద అశ్వత్థవృక్షం ఉన్నది. దాని కింద ఒక వ్యక్తి ధ్యాన నిమగ్నుడై ఉన్నట్టు నిమీలితాక్షుడై కూర్చుని ఉన్నాడు. అతని పర్యస్థ అలౌకిక తేజస్సుతో వెలిగి పోతూండడం గమనించి చంద్రగుప్తుడు అదేకంగా అతణ్ణే చూడసాగాడు. ఎవరో ఈ మహానుభావుడు అనుకున్నాడు.

కొన్ని క్షణాలకు ఆ వ్యక్తి కన్నులు తెరిచాడు. అవి రవి బింబోదయాన్ని చూచి వికసించిన పద్మజాతాలా ఉన్నాయి. నిర్నిమేషంగా చంద్రగుప్తుని చూస్తున్నవి.

"స్వామీ!" అన్నాడు చంద్రగుప్తుడు భక్తి నమ్రుడై.

"నేను స్వామిని కాను. దాసుణ్ణి, జగజ్జనని కాళికాదేవి దాసుణ్ణి. మరి మీరు?" అన్నా డతడు. ఆతని కంఠం సరస్వతీదేవి వీణాధ్వని వలె ఉన్నది.

అనువుకాని స్థలమూ, సమయమూ అని చంద్రగుప్తునికి తన నిజస్వరూపం బహిర్గతం చేసుకోవడం ఇష్టం లేదు.

"నే నొక సామాన్య పౌరుణ్ణి."

అత డింకా చంద్రగుప్తుని తదేకంగానే చూస్తూ ఉన్నాడు. అతని నేత్రద్వయంలో, ముఖంలో విచిత్రమైన దివ్యకాంతి నిర్దుర్నిలా ఉబికి వస్తున్నది.

"మీరు సామాన్యులు కారు."

చంద్రగుప్తుడు ఉలిక్కి పడ్డాడు.

"మహాపురుషులు. దేవి అనతి ఇచ్చిన విక్రమార్కులు" అన్నాడు అతడు మళ్ళీ.

"మీ మాటలు నాకు అర్థం కావడం లేదు, కాళిదాసుగారూ!" అన్నాడు చంద్రగుప్తుడు.

తల్లితండ్రులు ఎంతగానో క్రమించి, ప్రేమప్రదమైన పూలబాటలను వేస్తారు. తుదకు తానూ ముళ్ళ బాటల్లో జీవితాన్ని సాగిస్తారు. "ఏమైనా తల్లితండ్రులుకూడా పుణ్యం చేసి ఉండాలి. లేకుంటే ఈ నరకయాతన తప్పదు" అంటూ ముసలావిడ గట్టిగా ఓ నిట్టూర్పు విడిచింది.

ఆవిడ మనసు లోని ఆలోచనకు, కడలి లోని అలలకు అంతే లేదు.

స్టేషనులో గంట గణగణ మని మోగింది. వేచి ఉన్న వారి ముఖాల్లో ఆనందం తాండవ మాడింది. అవ్వ బట్టలు సర్దుకుంది. తన దగ్గరున్న చిల్లరతో టిక్కెట్టు మాత్రం కొనగలిగింది. రైలు ఆగగానే బిలబిలమంటూ ఎవరి ఆత్రతకొద్దీ వారు రైలెక్కారు. రైలు స్టేషన్ వదిలేసరికి రాత్రి పన్నెండు గంటలు దాటింది. రెండు గంటలు ఆలస్యంగా వచ్చి చేరింది రైలు అక్కడికి. నిద్ర మత్తులో తూలుతున్నారు పెట్టెలలోని ప్రయాణికులు. అవ్వ ఒక బల్లమీద కూర్చుని ఆకాశం వంక చూస్తూంది.

మేఘాలు నిర్మలంగా ఉన్నాయి. తారలు మిణుకు మిణుకు మంటున్నాయి. ముసలావిడ మనసుకు కొంత నెమ్మది ఏర్పడింది. రైలు కూత తీసుకుంటూ అతి వేగంగా కదిలింది.

పరధ్యానంలో ఉన్న అవ్వ తల పైకెత్తింది. బెర్తు పై పడుకున్న యువకు డెవడో మేల్కొని కిందికి దిగబోతూ కాళ్ళు తగిలించాడు.

'ఎంత పొగరు!' కోపంగా మనసులో తిట్టుకుంది ఆవిడ.

"క్షమించండి. పొరబాటు జరిగింది" అంటూ వినయంగా ప్రాదేయ పడ్డాడు కుర్రాడు, బెర్తు దిగుతూ చేసిన తప్పు తెలుసుకుని.

"పరవాలేదులే, నాయనా! నీవు ఒక రకంగా మంచివాడివే...నా కాళ్ళ కడ్డం ఎందుకు వచ్చావని కమురుకో లేదు నీవు" అంది ముసలావిడ నవ్వుముఖంతో. అతని కళ్ళలో నిద్ర మత్తు ఇంకా తేరలేదు. తూలుతున్నాడు.

తువ్వాలు, పబ్బు పెట్టె తీసుకుని బాత్‌రూములోకి నడిచాడు తరవాత. పది నిమిషాల కల్లా బయటికి వచ్చి పెట్టె, పరుపు సర్దుకుంటూ దీర్ఘాలోచనలో ఉన్న అవ్వగారిని "మీ దే ఊరు?" అంటూ ప్రశ్నించి డతడు. ఊరి పేరు చెప్పింది అవ్వ.

"నేను అక్కడే దిగాలి. నీకు తోడుంటాలే, అవ్వా" అన్నా డతడు, ఆవిడ ఆలోచన కనిపెట్టి.

"అయ్యో! ఆ ఊరప్పుడే దాటిపోయిందే! నే నక్కడే ఎక్కాను" అంటూ ఆత్రతగా పలికింది ముసలావిడ యువకునితో.

ముసలావిడ మాటల కతను విన్నపోయాడు. పక్క నున్న మంచం మీద ప్రయాణికుణ్ణి ప్రశ్నించాడు. నిజమేనని తేలింది తుదకు. తన నిద్ర మత్తుకు తానే నిందించుకున్నాడు మనసులో అతడు.

"ఎంత పొరబాటైపోయింది! నా కోసం స్టేషనుకు బండికూడా వచ్చి ఉంటుంది!" అంటూ వాపోయాడా యువకుడు.

"నిజమే, నాయనా! బండొకటి స్టేషనుకు వచ్చింది. నేనూ ఆ బండిలోనే స్టేషను వచ్చాను. బండివాడు ఈ రైల్లో ఎవరో పెద్దాయన వస్తాడని అన్నాడు" అంది అవ్వ ఆశ్చర్యంగా.

"అవును. నన్ను ఆనందపాళ్యంలో కొత్తగా పెట్టిన అప్పర్ ప్రైమరీ స్కూలుకు హెడ్‌మాస్టరుగా వేశారు. నే నక్కడికే వెళ్ళాలి. ప్రెసిడెంటుగారు బండి పంపి ఉంటారు" అన్నా డతను.

"ఆ ఆనందపాళ్యానికి రెండు ఫర్లాంగుల దూరంలో ఉన్న పిన్న కోటలో నేను ఉన్నాం" అంది అవ్వ ఆనందంగా.

"ఆ ఊర్లో టీచర్ నారాయణరాజు మీకు తెలిసే ఉంటారు. వారు కా కాళ్ళ పేహీరుడు. మీకు తెలిసే ఉంటా డతడు" అంటూ ఆత్రతగా అన్నా డతడు.

"తెలుసు" అంటూ ముక్తసరిగా జవా బిచ్చింది అవ్వ.

"నేను వాళ్ళ నాన్న దగ్గిరే చదువుకున్నా నవ్వా! ఆయన భార్య నన్ను కన్నతల్లి కంటే మిన్నగా చూచుకుంది. ఆవిడ అక్కడే ఉందా? ఆవిడను నేను కలుసుకోవాలి. నే నింత వాడినయింది వారి ఆశీర్వాదంతోనే" అన్నా డతడు ఆనందంగా.

"నాయనా! నీ పేరు?" అంది ముసలావిడ గద్గద కంఠంతో. ఆమె కళ్ళలో ఆనందబాష్పాలు నిండాయి.

"రామాంజనేయులు" అన్నా డతడు.

"మీ నాన్నగారి పేరు?" మరొక్క సారి ప్రశ్నించింది ముసలావిడ ఆత్రతగా.

"రేణిగుంట రాఘవరావుగారు."

అంతఃపురకు కల్లోలితమైన ఆవిడ మానస సరోవరంలో ప్రశాంతత ఏర్పడింది. సంతోషంతో గొంతు బొంగురు పోయింది.

"రామాంజీ! ఎన్నాళ్ళకు చూచావా! ఆ దుర్మార్గపు నారాయణరాజు తల్లిని నేనేరా" అంది అతి దుఃఖంతో.

"అమ్మా!" అంటూ పలికా డొక అమృత వాక్కు రామాంజనేయులు. ఆ తల్లి పాదాలకు అక్కడే నమస్కరించా డతను. నిండు హృదయంతో ఆనందంగా ఆశీర్వదించింది ముసలావిడ.

". . . మీ ప్రయాణం ఎందాకా?" అన్నాడు రామాంజనేయులు. ఆమె కళ్ళలో తిరుగుతున్న దుఃఖాశ్రువులు ఆనంద బాష్పాలుగా మారాయి.

"ఎక్కడికీ లేదు, నాయనా! నీ జతలోనే దిగేస్తాను. నీతో ఊరి కొచ్చేస్తాను" అంది ముసలావిడ నవ్వుతూ.

"అలాగే, మీ తెక్కడికీ వెళ్ళకండి. మీ ఋణం తీర్చుకోవాలనే మీ దగ్గరికి వస్తున్నాను." రామాంజనేయులు హృదయ పూర్వకంగా తన కన్నీటితో తల్లి పాదాలు కడిగాడు. ముది మనసులోని వ్యథ తీరింది. గాఢంగా కుమారుణ్ణి కౌగిలించుకుంది. ☆

క్షణభంగురం

సీరియల్ — పి. వి. కృష్ణమూర్తి

జరిగిన కథ

★

మగధ సామ్రాజ్యాధిపతి సముద్రగుప్తుడు. యువరాజు రామగుప్తుడు. రెండవ కుమారుడు చంద్రగుప్తుడు. సముద్రగుప్తుడు మృతి చెంది ఇంకా నలభైరోజులయినా కాలేదు—కాముడి మహోత్సవం యథాప్రకారం జరపమని రామగుప్తుని ఆదేశం. రామగుప్తుని ధర్మపత్ని, భావి సామ్రాజ్ఞి ధ్రువదేవిని చూస్తూ చంద్రగుప్తుడు గతం నెమరువేసుకొంటున్నాడు...గుప్తుల కులగురువు కాండిల్యమహాముని వద్ద శుశ్రూష చేస్తున్న కాలంలో సాకేత రాజనందన ధ్రువదేవి ఆశ్రమానికి వచ్చి; మహాముని ఆశీస్సులందుకొన్నది. చంద్రగుప్తుని మనసు దోచుకొని వెళ్ళింది. చంద్రగుప్తుని విద్యాభ్యాసం పూర్తి అయింది. రాజకీయ కారణాల మూలంగా ధ్రువదేవి రామగుప్తుని భార్య అయింది. నాగవంశ రాజు గణపతి నాగేంద్రుని కుమార్తె కుబేరనాగతో చంద్రగుప్తుని వివాహం నిశ్చయించాడు సముద్రగుప్తుడు. కాండిల్య మహాముని, శిఖరస్వామి కూడా చంద్రగుప్తుని చిత్తక్షోభ గుర్తించారు; అనుమతించారు. రాజ్యక్షేమం కోసం ధ్రువదేవిని మరిచిపొమ్మని హితవు చెప్పారు. వివాహానికి కుమారుని తీసుకొని వెళ్ళడానికి సముద్రగుప్తుడు పరివారంతో వచ్చాడు. పెండ్లి కొడుకును చేయడం మొదలుకొని కార్యకలాపాలన్నీ ధ్రువదేవి స్వయంగా నిర్వహిస్తున్నది. ఇది చంద్రగుప్తునికి మరింత బాధాకరంగా పరిణమించింది. కుబేరనాగతో చంద్రగుప్తుని వివాహం ఘనంగా జరిగింది. బావమరిది కుమార నాగేంద్రుడు చంద్రగుప్తునికి శ్రద్ధా గౌరవాలతో సర్వోపచారాలు చేసి, సన్నిహితుడయ్యాడు. వివాహానంతరం వివిధ దేశాల రాజులను, ప్రతినిధులను యథోచితంగా సత్కరించే నిమిత్తం సముద్రగుప్తుడు సభ ఏర్పాటు చేశాడు. క్షాత్రపరాజు సింహసేనుని దృష్టి ధ్రువదేవి మీద కేంద్రీకృతమై ఉండడం గమనించాడు చంద్రగుప్తుడు; కోపోద్రిక్తుడైనా అదనుకాదని నిగ్రహించుకొన్నాడు. ధ్రువదేవి సూచన ననుసరించి నూతన వధూవరులు కాశ్మీరులో ఆనందంగా ప్రణయలోకంలో విహరిస్తున్నారు. ఒకనాటి రాత్రి ధ్రువదేవి స్మరణతో మనసు వికలంకాగా చంద్రగుప్తుడు మధువు సేవించి, నిద్రలో ధ్రువదేవి నామం ఉచ్చరించాడు. కుబేరనాగ అతడి అంతర్యం అర్థం చేసుకొంది; బాధపడింది.

★

"అర్థంకాదు. నాకూ అర్థంకాదు. నాకు నేనే అర్థం కాను. ఏ స్థితిలో వచ్చి ఆ తల్లి పాదాలనుఆశ్రయించావో నాకే తెలియదు. తల్లి కన్నెత్త నన్ను చూచింది. నా ప్రజ్ఞలో ప్రతిభాన్వితమైన ఏ చైతన్యం ప్రవంతిలా ఉబికింది—ఏనేనో లోకోత్తరమైన మహా కావ్యాలు రచించాలని. కాని, ఆ ప్రవంతికి ఏదో మహా పర్వతం అడ్డు తగిలినట్టు బయటకు రాదు. ఆ తపన దుర్భరమైపోయి ఆ తల్లినే అడిగాను — ఆ అడ్డు తొలగించమని. అందుకు ఆ జనని — 'నిరీక్షించు, కుమారా! మార్య వంశక్రముడైన ఒక రాజకుమారుని దర్శనంతో నీ కవితాప్రవంతి అనర్గళంగా ప్రవహించి, నీవు రచించిన కావ్యాలు లోకోత్తరమూ, ఆచంద్రార్కమూ అయిన కీర్తిని గడించగలవని ఆశీర్వదించింది. మీ వర్తమాన చూడగానే నా కవితాప్రవంతికి అడ్డు తొలగి పోతూ ఉన్నట్టు ఉన్నది. అవును...అవును, మీరే విక్రమార్కులు."

'ఉన్మాదుడు కాదుగదా?' అనుకున్నాడు చంద్రగుప్తుడు. ఇంతలో ఆ పాత మధురమైన కంఠస్వరంతో—

"యా సృష్టిః స్రష్టురాద్యా, వహతి విధిహుతం
యాహవిర్యావహంత్రీ
యే ద్వే కాలం విధత్తః శ్రుతి విషయ గుణ
యాస్థితా వ్యాప్య విశ్వం
యా మాహుః సర్వభూత ప్రకృతి రితియయా
ప్రాణినః ప్రాణవంతః
ప్రత్యక్షాభిః ప్రపన్నస్తన మభిరవతువ
స్తాభిరష్టాభిరీశః" అంటూ అతడు చంద్రగుప్తుని ఆదేశంతో కాగలించుకున్నాడు. నాటకీయ నాటక రచనకు నాందీశ్లోకం బయట పడుతున్నది. మీ దర్శనంతో నేను ధన్యుణ్ణి అయ్యాను. చెప్పండి, ఇలా సామాన్య రూపంలో వచ్చిన మీ రెవరు?" అన్నాడు.

చంద్రగుప్తునికి ఏదో పట్టరాని ఆనందమే కలుగుతున్నది. కాని, తనను తాను సంబాళించుకున్నాడు.

"నన్ను చూచి మీ కవితా ధోరణి బయటపడుతున్నందుకు నాకు పరమానందంగా ఉన్నది. కాని, ఆ ధోరణి బహిర్గతం కావడమన్నది కేవలం దైవిక ప్రేరణ కావచ్చు. లేదా యాదృచ్ఛికం కావచ్చు. నా సందర్శనం నిమిత్త మాత్రమే అయి ఉంటుందని నా అభిప్రాయం. మీరింక నిరాహారులంగా కావ్య మాలిక అల్లి ఆ దేవిని అలంకరించండి. మిమ్మల్ని కరుణించిన ఆ దేవి కరుణా కటాక్షం నా పైన కూడా ప్రసరించిన నాడు నేను మీ రూపించిన విక్రమార్కుడనే కాగలను. ఇప్పటికీ నేను సామాన్యుణ్ణే, కార్యాంతరుడనై వెడుతున్నాను. నన్ను ఆశీర్వదించండి" అన్నాడు చంద్రగుప్తుడు.

"జయీభవ, విజయీభవ! ఆ మహాకాళి మిమ్మల్ని తప్పక అనుగ్రహిస్తుంది" అన్నాడు కాళిదాసు.

ఇద్దరూ ఆతని వద్ద వినయ ప్రపత్తులతో వీడ్కోలు తీసుకుని, ఆలయ ప్రాంగణం దాటి పుర వీథిని ప్రవేశించారు. ఆ రాత్రి వారు ఉజ్జయినిలోనే గడిపి, మర్నాడు వేకువనే కాలక్షేపాలు తీర్చుకుని మధురకు తిరుగు ప్రయాణ మైనారు.

(సశేషం)

ముది మనసు

—కల్లూరు రాఘవేంద్రరావు

"అయ్యా! బండి ఆపు ..."

అప్పుడే ఆకాశంలో అతి కాంతివంతంగా మెరిసిన ఒక మెరుపు రేఖ వెలుగులో బండి వాడు ఆమెను చూచాడు. ఆమె వడుసు ముదిరిన స్త్రీ. ప్రయాణ బడలిక ఆమెలో బాగా కనిపిస్తూంది. ఆమె చంకలో పాత బట్టల పెద్ద మూట ఒకటి ఉంది.

లోకం చీకటితో స్నేహం చేయబోయే సమయ మది. కారు మబ్బులతో భయంకరంగా ఉంది ఆకాశం. అప్పుడప్పుడు మేఘ గర్జనలు కూడా వినిపిస్తున్నాయి. గాలికూడా వేగంగా విస్తూంది.

మబ్బులు వర్షించడం ప్రారంభించాయి.

"ఎక్కడిదాకా, తల్లీ? దొరుకుంది వస్తుంటివి? ... ఎక్కు ... బండెక్కు. మబ్బు కమురుస్తూంది" అన్నాడు బండి వాడు.

జనసంచారం లేని ఆ బండి త్రోవలో నడిచి వస్తున్న ఆ ఘనవలిదాన్ని గమనించి, అలా ఒంటరిగా నదిలిపోవడానికి అతడికి మన సొప్పలేదు. బాగీగా ఉన్న బండిలోనికి మూటను గిరాటేసి, 'రామచంద్రా! అంతా నీ దయ ...' అంటూ, "మారేండ్లు బ్రతకరా, నాయనా!" అంటూ బండి వాణ్ణి ఆశీర్వదించింది ముసలావిడ. నవ్వుకొన్నాడు బండివాడు.

"మారేండ్లు బతికి నస్సేం సేయమంటావు, పెద్దమ్మా! నాకేం పిల్లా, పీచా ... భూమీ, బుర్రా —" వెయ్యేళ్ళతో ఎద్దుల్ని అదలిస్తూ అన్నాడు బండివాడు. ఎద్దులు చిరుగంటలను శబ్దం చేసుకొంటూ వేగంగా కదిలిపోతున్నాయి.

'ఈ కాలానికి నీవే పుణ్యాత్ముడ వయ్యా!' అంటూ అతణ్ణి మెచ్చుకొంది ముసలావిడ మనసులోనే.

ఇంతలోనే మేఘ మొకటి గట్టిగా ఉరిమింది. మెరుపు తీగ ఉద్ధృతమైన కాంతితో తళుక్కున మెరిసి మాయమైంది. వృద్ధురాలి మనసు కలత చెందింది.

"వా నెక్కునైందే ... త్వరగా బండి పోనీ, నాయనా! రైలు కెళ్ళాలి" అంది ఆకాశం వంక చూస్తూ ముసలావిడ. నీస్సన్న చలిగాలికి తట్టుకోలేక చీర కొంగును గట్టిగా తలకు చుట్టుక గలిగిందేకాని, ముసురుతున్న ఆలోచనల్ని అదుపులో పెట్టుకోలేక పోతూంది ముసలావిడ. అవి చలిగాలి కంటే అధికంగా ఆమెను వణికించేస్తున్నాయి. గుండె ఎందుకో కొట్టుకొంటూంది వేగంగా. ఒకొక్కసారి అన్నింటిని మరిచి, గుండె విబ్బరం చేసుకొని, ఎంతో హుషారుగా మాట్లాడ్డానికి ప్రయత్నం చేస్తూంది. ఆ పావు పరిసరాలు దాటి తా నెంత దూరంగా ఉంటే అంత మంచి దనుకొంటూంది ఆమె. సాధ్య మైనంత త్వరలో ఈ స్మృతులను మనసులో నుండి తొలగించుకోవాలని, ప్రశాంతతను పొందాలని వివిధ రకాలుగా ఆవిడ ప్రయత్నిస్తూంది కాని, అని వీడడం లేదు.

"పెద్దమ్మా! నే రైలుకాటికే ఎలుతున్నా ... అయ్యోరి కెరుకున్నోరు ఈ యూళ రైల్లో వత్తారు. ఆళ్ళను తోడుకు రావాలి. ఇంకా పొద్దుంది రైలొచ్చేందుకు" అంటూ ఎద్దుల్ని కొంచెం అదిలించాడు బండివాడు.

కొన్ని నిమిషాల్లో బండి రైలుస్టేషన్ చేరింది.

* * *

ఒంటరిగా కూర్చుంటే తనిక ఈ ఆలోచనలు చంపుకు తినక మానవనే భయంతో అవ్వ ఆడవాళ్ళు కూర్చున్న లేడీస్ వెయిటింగ్ రూములో ఒక మూల కూర్చుంది, బిక్కుబిక్కుమంటూ.

అవ్వ కుమిలి కుమిలి ఏడుస్తూంది. ఆమె దు